**కథ**

**"శ్వేతా డి(య)ర్! ఫోన్ ఫర్ యు!" పక్కగదిలో వున్న కూతురిని పిలిచి (రి)సీవర్ పక్కన పె(ట్టా)రు ఆనంద్‌గారు. డ్రాయింగ్ రూమ్‌లోకి పరిగెత్తుకొచ్చి(ం)ది శ్వేత.**

''హాయ్ వరుణ్! సెల్‌కి చేయొచ్చుగా!'' ఆ(మె) (గొంతు)లో ఏదో హుషారు. కళ్ళలో మెరుపు. పరిస(రా)ల్ని పట్టించుకోని తన్మయత్వం.

కూతురికి ఫోను వచ్చిందని చెప్పి మా(ర్ని)ంగ్ వాక్‌కి వెళ్ళిపోయిన ఆనంద్‌గారు ఏమీ పట్టి(ంచు)కోలేదు కానీ శ్వేత తల్లి రమాదేవి మాత్రం క(ొం)చెం ఇబ్బందిగా ఫీల్ అయింది.

శ్వేత ఫోనులో మాట్లాడుతున్నంత సేపూ (ఆ)విడ అక్కడే ఏదో ఒక పని కల్పించుకుని తచ్చా(డు)తూ

# లవ్వా లాజిక్కా

వుండిపోయింది.

ఫోను పెట్టీపెట్టగానే, ''అంతసేపు ఏ(మి మా)ట్లాడాలా? అదీ ఎవరో అబ్బాయితో''

తల్లి మాటలకి కళ్ళు విప్పార్చి ఆశ్చ(ర్యం)గా చూసింది శ్వేత. ''కమాన్ మమ్మీ, ఏ(మి)టో కొత్తగా మాట్లాడుతున్నావు?'' అనుకో(కుం)డా నవ్వు కూడా వచ్చింది శ్వేతకి. తల్లి మ(ా)టలు విడ్డూరంగా అనిపించి, ఆఫీసు టైమవు(తోం)ది, సాయంత్రం మాట్లాడవచ్చులే అనుకుంది.

★ ★ ★

''ఏవండీ, శ్వేత మ్యారేజి గురించి ఆ(లో)చిస్తున్నారా లేదా!'' వాకింగ్ నించి తిరిగొచ్చిన ఆ(న)ంద్‌గారిని ఒక్క నిముషం కూడా ఆలస్యం చేయ(కుం)డా అడిగిందావిడ.

''అఫ్‌కోర్స్. ఈరోజే మార్నింగ్ వాక్‌లో రావుగారు కలిసారు. వచ్చే నెల వాళ్ళబ్బాయి అ(మె)రికా నించి వస్తున్నాడట. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇ(ం)జనీర్లే కాబట్టి ఈడూజోడూ బాగుంటుందని (ఆ)యన కూడా అన్నారు.''

''ఏమో దాని చెవిలో కూడా ఈ (మా)ట వెయ్యండి''

''ఏమిటీ కూతురంటే కొత్తగా అలా భ(య)పడుతున్నావు?''

''అవడానికి మన కూతురే, కానీ షి (బి)లాంగ్స్ టు (ప్ర)జెంట్ జనరేషన్.'' భర్త ఆ విషయా(న్ని) సీరియస్‌గా తీసుకోడం లేదనిపించి గట్టిగానే అందావిడ.

''అరెరె! ఏమి(టి) (అ)ందోయ్ నీకు! ఏ జనరేషన్‌కి చెందినదయినా (మ)న కూతురు మనకి చెప్పకుండా ఏమీ చెయ్యదు. (అ)లాంటి అవసరం కూడా లేదు దానికి. మామూ(లు)గా పెంచామా! అది మనకి ఓ ఫ్రెండ్''

''మీకు తను (ఫ్ర)ెండ్‌లాగా అనిపించచ్చు. కానీ నేను మాత్రం (త)ల్లినే, నా కూతురు తొందరగా సెటిల్ అయితే (చూ)డాలని వుంది. చిన్నప్పటి నుంచీ ఏది కావ(ాలం)టే అది కొన్నారు, ఇచ్చారు, నెత్తికెక్కి(ం)చుకున్నారు''

ఆనంద్‌గారు ఆ(వి)డ మాటలకి విరగబడి నవ్వారు. ఆవిడ సీరియస్(గా) ముఖం మాడ్చుకుని టేబిల్ మీది టిఫిన్ ప్లేట్ల(ని) లోపలికి తీసుకెళ్ళిపోయింది.

''ఓ.కే. ఈరో(జే) దాంతో పెళ్ళి గురించి మాట్లాడతాను సరేనా!'' చెయ్యి తుడుచుకుంటూ అన్నారాయన.

ఊఁ, ఇప్పుడ(ు) (దా)ర్రా దారిలోకి అన్నట్లుగా చూసిందావిడ (ప)క్కకి తిరిగి.

★ ★ ★

రాత్రి పది గ(ం)టల దాకా కంప్యూటర్ మీద ఆఫీసు పని చే(స్తూ)కుంది శ్వేత. గదిలోకి తొంగి చూసిన ఆనంద్(గా)రు పనయిపోయాక మాట్లాడవచ్చులే అనుకుని (వె)ళ్ళీ హాల్లోకి వచ్చి కూర్చుని టీవీ ఆన్ చేసారు.

''డాడీ'' ఎదు(రు)గా శ్వేత.

''ఊఁ'' పక్కకి తిరిగి చూసారాయన.

''టీవీ ఆపేస్తా(వా)?''

టీవీ ఆపేసి (మౌ)నంగా ఆమెనే చూస్తూండిపోయారు. లేవబో(తు)న్న తల్లిని ''మమ్మీ నువ్వు కూడా ఇక్కడే (ఉ)ండు. నేను మీతో ఒక విషయం గురించి మాట్లా(డా)లి''

తల్లిదండ్రులి(ద్ద)రూ ముఖాలు చూసుకున్నారు.

''ఐ వాంట్ (టు) మ్యారీ మై కొలీగ్ వరుణ్''

ఆ హాలులో(ని) నిశ్శబ్దం వాళ్ళు ముగ్గురి మధ్యా ఏనాడూ లేని (టె)న్షన్‌ని సృష్టించింది.

తను వూహి(ంచి)ందే కరెక్ట్ అన్న ధీమా రమాదేవి ముఖంలో కనిపించింది.

కానీ, తన చిట్టితల్లి, తన ప్రాణంతో సమానమయిన ఏకైక సంతానం శ్వేత ఏనాడూ ఇలాంటి పని చేయదు అన్న గట్టి నమ్మకంతో వున్న ఆనంద్‌గారికి మాత్రం ఏదో దెబ్బ తగిలినట్లయింది. అది శరీరాన్నీ మనసునీ కలగలిపి బాధపెట్టింది. ఆ బాధని ఎలా ఎక్స్‌ప్రెస్ చేయాలో తెలియక మాటలు రాని వాడిలా అయిపోయారు.

కాస్సేపయ్యాక కోపంగా సూటిగా చూసారాయన కూతురివైపు.

తను వూహించినట్లు బిహేవ్ చేయని తండ్రిని చూసి తికమకపడింది శ్వేత.

''మేమేం తక్కువ చేసామని ఇలా చేసావు?'' కూతుర్ని కొరకొరా చూస్తూ అడిగింది తల్లి.

''నేను చేసిన ఎక్కువేమిటి? మీరిద్దరూ అలా అన్‌ప్లెజెంట్ అయిపోయారు? ఐ లైక్ వరుణ్'' ఆమెలో వున్న నిస్సహాయతకి తోడుగా దుఃఖం కూడా నేనున్నానంటూ ముంచుకు వచ్చింది.

''డాడీ, ప్లీజ్! మీరు కూడా అందరి పేరెంట్స్‌లా రియాక్టు..''

''స్టాపిట్!'' ఆమె మాట పూర్తికాకుండా గట్టిగా అరిచారాయన.

''నువ్వెవరివే మాకు చెప్పేందుకు?'' టీపాయ్ మీద వున్న ఫ్లవర్‌వాజ్‌ని తోసేస్తూ ఉగ్రరూపంతో లేచారాయన.

ఒక్కసారిగా ఆయనలా కోపం తెచ్చుకోవడంతో బిత్తరపోయారు తల్లీకూతుళ్ళు.

రమాదేవి గబుక్కున భర్త చెయ్యి పట్టుకుని ''మీరిలా రండి'' అని లాక్కెళ్ళింది.

తల్లిదండ్రులిద్దరూ తనని శత్రువులా చూడటాన్ని తట్టుకోలేకపోయింది శ్వేత.

తన రూమ్‌లోకెళ్ళి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోడానికి ప్రయత్నించింది. ఏ చిన్న ఇబ్బంది వచ్చినా నేనున్నానురా కన్నా అంటూ దగ్గరకు తీసుకునే తండ్రి, తనకి ఏమాత్రం విలువ ఇవ్వకుండా అంత క్రూరంగా ప్రవర్తించడాన్ని తట్టుకోలేకపోతోంది. 'ఎలా! ఎలా! ఏం చేయాలి! తన తండ్రి కూడా అందరిలాంటి వాడేనా?' ఆమెకి నిద్ర కరువయింది.

రమాదేవి భర్త అవస్థని చూసి, ''పడుకోడానికి ట్రై చేయండీ'' అంది.

చటుక్కున లేచి కూర్చున్నారాయన.

''పేరెంట్స్ అనేవాళ్లు పిల్లల్ని ఎప్పుడు కావాలో ప్లాన్ చేసి కంటారు. ఏది కావాలంటే అది తెచ్చిపెడతారు. నిద్రాహారాలు మాని వారి బాగోగులు చూసుకుంటారు. వారి చదువు, ఉద్యోగాల గురించి కలలు కనడమే కాకుండా, టెన్షన్ కూడా పడతారు. సర్వస్వం పిల్లలే నన్నట్లు బతకుతారు. కానీ వారి లైఫ్ పార్ట్‌నర్‌ని ఎంచే కోరిక మాత్రం వుండకూడదా! ఎక్కడో, ఎవరెవరి ఇళ్ళలోనో

...ంచి ఎప్పుడు ఉంటే విన్నాం కానీ, ... కలి ...ంచే ... ఏమిటో ఈరోజు తెలుస్తోంది ...!'' అంటున్న భర్తని అలా ఎప్పుడూ బేలగా ... చూసి ఆవిడ చలించిపోయింది.

''ఊరుకోండి! శ్వేతకి నచ్చచెప్దాం. ...ంటుంది''

''నాకయితే హోప్స్ లేవు''

★ ★ ★

కాఫీ తాగుతూ పేపరు చూస్తున్న తండ్రికి ఎదురుగా కూర్చుంది శ్వేత. రాత్రంతా నిద్రలే ఆమె కళ్ళు ఉబ్బి వున్నాయి.

అది గమనించే స్థితిలో లేరాయన.

''మోడరన్‌గా పెంచినందుకు, ఫ్రీడమ్ ఇచ్చినందుకు మాకు పనిష్‌మెంటా?'' పేపరులోంచి తలెత్తకుండానే అడిగారాయన.

జవాబు ఇవ్వాలా వద్దా అని సంకోచించి, ఆ తరువాత ఓ నిర్ణయానికి వచ్చినట్టు,

''మోడరన్ అంటే, జీన్స్ వేసుకోడానికి పర్మిషన్ ఇవ్వడమూ, డిస్కోకి వెడతానంటే పంపడమూ, కావల్సిన కోర్సు చెయ్యడానికీ, కావల్సిన ఉద్యోగం చెయ్యడానికీ పర్మిషన్ ఇవ్వడం మాత్రమేనా?''

మరి! అన్నట్టు తలెత్తి చూసారాయన.

''మోడరన్ థింకింగ్‌ని ఎంకరేజ్ చేయరా? అప్రిషియేట్ చేయరా?''

''అంత మోడరన్ పని ఏం చేస్తున్నావుట?''

''పెళ్ళిచూపుల్లో కొద్ది నిముషాలు ఒకరినొకరు చూసుకుని పెళ్ళి చేసుకోవాలని డిసైడ్ చేసుకోవడం, అలాంటి పాత పద్ధతులని కాదని, నచ్చినవాడిని ఎన్నుకోడం...''

''అంత నచ్చినవాడు ఎవడట?''

''నా కొలీగ్ వరుణ్! ఏడాదిన్నర నుంచీ పరిచయం వుంది. పంజాబీ.'' సున్నితంగా చెప్పింది.

''వ్వాట్!''

రమాదేవి కూడా షాక్ తింది.

''అలాంటి మ్యారేజెస్ ఫ్లాప్ అయినవెన్నో వున్నాయి''

''అరేంజ్డ్ మ్యారేజెస్ అన్నీ కూడా సక్సెస్ కాదు''

''అతని కల్చర్ వేరు. మన కల్చర్ వేరు''


''అతను అన్ని కల్చర్స్ తెలిసినవాడు. అర్థం చేసుకోండి'' అన్న ఆవేదన ఆమె కంఠంలో.

''ఎలా చూసినా నువ్వు చేసింది తప్పు. మాకూ కోరికలుంటాయి. మా కూతురికేం కావాలో మాకు తెలుసు!''

''నేను కావాలనుకున్నది మీరిచ్చారు. ఇవ్వాలనుకున్నవి మీరివ్వరు. కానీ నేను పొందాలనుకున్న వాటిని మీరెలా గుర్తిస్తారు మమ్మీ!'' ఆవేశం వచ్చింది శ్వేతకి.

''టూమచ్ ఫ్రీడమ్ ఇచ్చి తప్పు చేశారు మీ డాడీ. నేను చెబుతూనే వున్నాను''

''ఫ్రీడమా! ...ండివిడ్యుయాలిటీ వుండాలి. ఆడపిల్లలకి వ్యక్తిత్వం అనేది చాలా ముఖ్యం అని చెప్పేవారు. మీ ఇద్దరి సహాయంతో నేను పెంచుకున్నదే కదా మమ్మీ! దాన్ని ఆచరణలో పెట్టేసరికి వ్యక్తిత్వపు విలువలు మారిపోయాయా? నాకేదో తేరగా ఫ్రీడమ్ ఇచ్చే సామనుకుంటున్నారా?''



ఆనంద్‌గారు ఆవేశంతో లేచి నిలబడ్డారు.

''ఐ డోంట్ వాంట్ టు టాక్ టు యూ'' చేతిలో పేపరు విసిరేసి లోపలికెళ్ళబోయారాయన.

ఇష్టపడిన వ్యక్తిని పెళ్ళి చేసుకోవడం ఇంత కష్టమా! వరుణ్ తలపులతో నిండిన మధురానుభూతుల్ని ఎవరో బలవంతంగా లాగేసుకుంటున్న ఫీలింగ్‌తో, పుట్టి బుద్ధెరిగాక భయం అంటే ఏమిటో తెలియకుండా పెరిగిన శ్వేతకి కాళ్ళు వణుకుతున్నాయి. ఆ ఇంటి ముద్దుబిడ్డ మొట్టమొదటిసారిగా ఒంటరితనంతో విలవిల్లాడింది.

ఒక్కసారిగా కూతుర్ని ఆ స్థితిలో చూసిన రమాదేవికి తను తప్పు చేస్తున్నానా అన్న భావన కలిగి, ఆమెని ఓదార్చాలన్న కోరిక కలిగి, రెండడుగులు ముందుకి వేసింది. కానీ అంతలోనే కూతురు తమని పెట్టిన క్షోభ గుర్తుకువచ్చి, అన్ని మమకారాల్నీ ఏర్పాటు ...ఖాపంలోకి మార్చేయగా, నీరసంగా ఎదురుగా వున్న సోఫాలో ఆమె కూడా కూలబడింది.

కూతురి వేదనా, తల్లి ఆవేదనా ఎదురుబదురుగా వుండి కాసేపు కొట్టుమిట్టాడాక,

''నిన్ను ఒక ఫ్రెండ్‌లాగా ట్రీట్ చేసాం. ఏనాడూ ఏమీ తక్కువ చేయలేదు. ఈ విషయం మాకు ముందుగా చెప్పుండచ్చుగా. మమ్మల్ని పరాయివాళ్ళుగా ట్రీట్ చేసావు. అందుకే బాధ''

''ఏ విషయం మమ్మీ!''

''అదే వరుణ్‌ని పెళ్ళి చేసుకోవాలని వుందని. సీక్రెట్‌గా వుంచావు మాకు చెప్పకుండా''

''ఆహా! ముందుగా చెప్పివుంటే ఒప్పుకునేవారు. ఇప్పుడు చెబుతున్నానని ఒప్పుకోడం లేదు. అంతేగా! మీ ఈగో దెబ్బతింది. ఇప్పుడు నో అంటేనే మీ పెద్దరికం నిలబడుతుంది. ఇదేనా ఫ్రెండ్‌షిప్ అంటే!''

కూతురి మాటలు లోపల వున్న ఆనంద్‌గారి చెవిలో కూడా పడ్డాయి.

**విజయలక్ష్మి మురళీధర్**

''ముందుగా చెప్పి వుంటే బాగుండేది ఇన్నం దుకు అంత రాద్ధాంతం చేస్తావేమిటి!''

ఆ మాటలకి శ్వేత ముఖం ఎర్రగా అయింది. గొంతు కూడా హెచ్చింది.

''ముందుగా! ఏమిటి ముందుగా! అతను ఏడా దిన్నరక్రితం మా ఆఫీసులో కొలీగ్‌గా పరిచయం చాడు. బావున్నాడు అనుకున్నాను. అప్పుడు చెప్పాలా పెళ్ళి చేసుకోవాలని వుందని! ... శ్వేత అతను చాలా పనిమంతుడని గ్రహించాను. అప్పుడు చెప్పాలా!? అలా అయితే కేటగిరీల్లోకి వచ్చే కుర్రాళ్ళు ఓ పాతికమందయినా ఉన్నారు. ఎంతోమంది కుర్రాళ్ళు నాకెన్నోసార్లు లిఫ్ట్ ఇచ్చారు. కానీ ఇతనితో బైక్ మీద వెడుతున్నప్పుడు మాత్రం భుజం మీద చెయ్యి వెయ్యాలనిపించింది. అలాంటి కోరిక పుట్టిందోచ్ అంటూ పరిగెత్తుకొచ్చి మీకు చెప్పాలా? అతను చాలా సీరియస్‌గా ఆఫీసు విషయాలు చర్చిస్తున్నప్పుడు ఓసారి అతని బుగ్గని తాకాలనిపించింది, అప్పుడు చెప్పాలా

మా స్నేహం పెరిగాక ఓసారి సినిమాకి వెళ్ళాం, అతను సడన్‌గా నా భుజం చుట్టూ చెయ్యి వేశాడు. నాకు నచ్చలేదు. అలిగి రెండు రోజులు అతనితో మాట్లాడలేదు.

కానీ అతని స్పర్శని తలుచుకున్నప్పుడల్లా, అతని గుండెల్లో ఒదిగిపోకుండా అలా ... తెచ్చుకున్నానేంటి, మళ్ళీ అతను నాతో మా ... తాడో లేదోనని ... యం వేసింది. ఆ ఫీలింగ్‌ని మీతో వచ్చి చెప్పాలా!

అతన్ని చూడకుండా, మాట్లాడకుండా వుండలేననిపించింది. ... నికీ అంతే. మేం రొమాంటిక్‌గా చెప్పుకున్న 'సారీ'లూ, 'థాంక్స్'లూ, 'ఐ మిస్ యూ'ల గురించి వచ్చి చెప్పుండాలా?

ప్రొఫెషనల్‌గా, ఎమోషనల్‌గా, సోషల్‌గా, ఫ్రెండ్లీగా, మేము చర్చించుకోని విషయాలే లేవు. గంటలు గంటలు మాట్లాడుకున్నా ఒక్క నిముషం కూడా మాకు బోర్ కొట్టదు. మేమిద్దరమూ ఒకళ్ళకొకళ్ళు మా లోపాలతో సహా భరించగలమనిపించింది. ఒకళ్ళనొకళ్ళు వదిలి వుండలేమనిపించింది.

వారం క్రితమే, ... వారం క్రితమే మా స్నేహానికి ఓ రూపం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అదే పెళ్లి చేసుకుంటేనే బాగుంటుందనుకున్నాం. ముందు నేను నిర్ణయించుకున్నాక కదా మీకు చెప్పాలి. అయినా విషయాన్ని మీకు వారం రోజుల్లో చెప్పాను. ఎంతో ... మోడరన్ అనుకున్న మీరే ఇలా బిహేవ్ చేస్తే, ... పేరెంట్స్ కూడా మీలాగే రియాక్టు అయి... మా గతి ఏమిటని భయంగా వుంది. ఛ!''

మనసంతా ... కు చేసుకుని వెళ్ళిపోయిన కూతుర్ని చూసి ... రికి నెత్తిన తొట్టెడు నీళ్ళు వేసి కూర్చున్న అహం మెదడు ... వున్న ఆలోచనలోకి చొరబడి, మెల్లిగా రక్తనాళాల్లో ప్రవహించడం మొదలుపెట్టి శరీరానికి ప్రశాంతతని కలిగించింది వాళ్ళిద్దరికీ.

★ ★ ★

మనసు పాడు... శ్వేత రెండ్రోజులు ఆఫీసుకెళ్ళలేదు. కానీ రెండ... రోజునే శ్వేత ఆఫీసుకి ఆనందరావుగారు బయలు ... చేరారు.

రిసెప్షన్‌లో ఫ... వరుణ్‌ని కలవాలని మెసేజ్ పంపడం ఒక ఎత్తు...

తన కూతురు ... పార్ట్నర్‌గా ఎన్నుకుని సస్పెన్స్‌గా పెట్టిన అతను ఎలా వుంటాడా, ఎలా రిసీవ్ చేసుకోవాలా అన్న ... ఉత్సుకతతో గుండెలు ఉద్వేగాన్ని చెందడం ఒక ... అయింది. ఎంతైనా తండ్రి హృదయం, ఎంత ... మారుకుంటుందీ! ఎలా వున్నా కూడా, అతని మేధస్సుకీ, సంస్కారానికీ కూతురు విలువిచ్చింది కాబట్టి, మౌనంగా అంగీకరించడమే మంచిది.

అన్ని సస్పెన్స్‌లనీ చెదరగొడుతూ, అన్ని అనుమానాలనీ పటాపంచలు చేస్తూ హుందాగా, చిరుమందహాసంతో, ఆరడుగుల ఎత్తున్న అందగాడు, ఏదో అడ్వర్టయిజ్‌మెంట్‌లోని హేండ్సమ్ ఫెలో నడిచి రావట్లేదు కదా అన్నట్లు నడచి వచ్చిన అతను వరుణ్ అని తెలుసుకుని తన జీవితం మొత్తం మీదా ఏనాడూ పొందనటువంటి ఆహ్లాదాన్ని పొందారాయన.

ఆ అబ్బాయి రాగానే ఆయన కాళ్ళకి వంగి దణ్ణం పెట్టాడు. అనుకోకుండానే అతన్ని అక్కున చేర్చుకున్నారు ఆనందరావుగారు.

★ ★ ★

పంజాబీ కల్చర్‌లోని అన్ని సాంప్రదాయాల్నీ పాటిస్తూ ఆడుతూ పాడుతూ వున్న ఆ ఆనందమయ వాతావరణంలో కలిసిపోయి పాటలకి డాన్స్ చేస్తున్న రమాదేవిని చూసి నవ్వుకున్నారు ఆనందరావుగారు. దిష్టి తగిలేంత అందంగా ఆనందంగా కూతురూ అల్లుడూ.

కుటుంబంలో తండ్రి స్థానంలో తనూ, తల్లి స్థానంలో రమా, తమ అహంభావాల్ని పోషించుకోవడమే బాధ్యతనుకున్నారు. కానీ పిల్లల మనోభావాలని తెలుసుకుని, వారి ఇష్టాలని అర్థం చేసుకుని, వారి వ్యక్తిత్వాలకి విలువ ఇవ్వడమే బాధ్యతని వహించడం అని ఆనందరావుగారికి ఆరోజు బాగా తెలిసొచ్చింది.

'ఆనందం పొందే అవకాశాలు మళ్ళీ మళ్ళీ రావు. మనుషులూ, మనసులూ కలిసిన చోటే ఆనందం తాండవిస్తుంది.

ఆ ఆనందాన్ని అనుభవించే అవకాశాన్ని తను మాత్రం ఎందుకు జారవిడుచుకోవాలి!' అనుకుంటూ అక్కడ వున్న గుంపులో అల్లరి చేసుకుంటూ చేరిపోయారాయన కూడా.

❀



## వారసత్వం

**ఏ రంగంలోనైనా వారసత్వం పెరిగిపోతున్న రోజులివి. అలాంటిది అత్యంత ప్రభావవంతమైన సినిమాల్లో వారసుల తాకిడి మామూలుగా ఉంటుందా? 'ఇండస్ట్రీలో వారసత్వం ఇప్పుడు బాగా పెరిగిపోయింది. ఫలానా యాక్టర్ అబ్బాయి, అమ్మాయి అంటే వారు కూడా సహజసిద్ధంగా నటులే అన్నట్టుగా ఉంది. కాస్తంత వయసు వచ్చేసరికి వారికి ఇంట్రెస్ట్ ఉన్నా లేకున్నా వారిని నటులుగా మార్చేస్తున్నారు కొంతమంది. అయితే వారిలో కొందరు సక్సెస్ అవుతున్నారు. హేమమాలినీ తనయ ఈషాడియోల్ ఆమెకంటే బాగా డ్యాన్స్ చేస్తుంది. చాలా సింపుల్‌గా ఉంటుంది' అని కితాబులిస్తోంది జుహీబబ్బర్.**